06ATP10_06ATP10.qxd 10-10-2023 PM 10:54 Page 1



## చంద్రబాబునాయుడు ఏ తప్పు చేయలేదని అశేష ప్రజానీకమే ముక్తకంఠంతో చెబుతున్నారు

- ఉమా మహేశ్వరనాయుడు



నిరసనలు తెలియజేస్తున్న దృశ్యాలు

**కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

చంద్రబాబునాయుడు ఏ తప్పు చేయలేదని అశేష ప్రజానీకమే ముక్తకంఠంతో చెబుతూ సంఘీభావం తెలుపుతున్నారని కళ్యాణదుర్గం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు అన్నారు. మంగళవారం అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం పట్టణంలోని శ్రీపట్టాభి రామస్వామి దేవాలయం, మున్సిపాలిటీ పరిధిలోని దొడగట్ట రోడ్‌లో గల చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు, కోటవీధిలో గల జామియా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడి ఆరోగ్యం కోసం జైలు నుంచి కడిగిన ముత్యంలా బయటికి రావాలని మసీదులు, దేవాలయాలు, చర్చిల్లో పూజలు చేస్తూ మద్దతు తెలుపుతున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల అరోగ్య రక్షణకే సురక్ష



కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ రాజేష్‌కుమార్

**బ్రహ్మసముద్రం, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

మండలంలోని తీటకల్లు గ్రామ పంచాయితీలో మంగళవారం సర్పంచ్ అధ్యక్షతన జరిగిన జగనన్న అరోగ్య సురక్ష కార్యక్రమంలో డాక్టర్ రాజేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రజల అరోగ్యం ప్రభుత్వం,అధికారుల భాధ్యతగా తీసుకొని ప్రజల అరోగ్యంను క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికి వెళ్ళి వారి అరోగ్య పరిస్థితులను తెలుసుకొని వారికి తగిన వైద్యం అందించాలన్న ఉద్దేశంతో చేపట్టిన కార్యక్రమంలో 197 మందికి వైద్యం అందించామని అన్నారు.అనంతరం ఎంపిడీఓ దాసానాయక్ మాట్లాడుతూ జగనన్న అరోగ్య సురక్ష కార్య క్రమంను క్షేత్రస్థాయిలో విజయవంతం చేసిన అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఓబుళపతి,ఏఓ నందకిషోర్,ఐసిడియస్ సూపర్‌వైజర్ కాసీంబి,పంచాయితీ కార్యదర్శి రవి,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## పంచాయితీల అభివృద్ధిపై సమీక్షా సమావేశం

**గుడిబండ, అక్టోబర్ 10 ప్రభాతవార్త**



సమావేశంలో పాల్గొన్న అధికారులు

గుడిబండ మండల కేంద్రం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ రామారావు ఆధ్వర్యంలో పంచాయితీల అభివృద్ధిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయితీల అభివృద్ధికి సలహాలు సూచనలు అందిస్తూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి అధికారి పంచాయితీల అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు నాగభూషణం, ఈఓఆర్డి నాగరాజునాయక్, విద్యుత్ ఏఈ విశ్వనాథ్ సచివాలయ సిబ్బంది, తదితర అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగలు తెగిపడి మృతి

**లేపాక్షి, అక్టోబర్ 10 ప్రభాతవార్త**



మండలంలోని కొండూరు గ్రామంలో శనివారం విద్యుత్‌తీగలు తెగిపడి ఆవు మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రైతు రోజువారి పనుల్లో భాగంగా మేత కోసం పొలాల్లోకి ఆవును తీసుకెళ్లగా అకస్మాత్తుగా విద్యుత్‌తీగలు తెగి ఆవు మీద పడడంతో మృతి చెందినట్లు రైతు నాగరాజు తెలిపారు. ఇదే విషయంపై విద్యుత్ ఎఇకి వినతిపత్రం అందచేసి తాను పేద రైతునని తగిన సహాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆవు దాదాపు 80 వేల రూపాయల వరకు వుంటుందని రైతు నాగరాజు తెలిపారు.

← ట్రాన్స్‌కో ఎఇకి వినతిపత్రం అందచేస్తున్న రైతు

## మందు బాబులకు అడ్డాగా మారిని కంబదూరు రెవెన్యూ అతిథి గృహం



కంబదూరు అతిథి గృహం

**కంబదూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

పరిశుభ్రంగా ఉండాల్సిన ఒక ప్రభుత్వ భవనం చెత్తకు నిలయంగా మారుతోంది. కంబదూరు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంకు వేళ్లే దారిలో ఉన్న రెవెన్యూ అతిథి గృహం చెత్తా చెదారం,ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలతో నిండిపోయి అపరిశుభ్రంగా తయారవుతుంది.వ్యర్థ పదార్థాల వల్ల వాతావరణ కాలుష్యం రోగాలు ప్రబలే అవకాశం ఉందని చుట్టూ ప్రక్కల ప్రజల ఉవాపోతున్నారు.ఇతర ప్రాంతాల నుంచి వచ్చే అదికారులకు విశ్రాంతి తీసుకోవడానికి ఏర్పాటు చేసిన ఈ భవనం మందు బాబులకు అడ్డాగా మారుతోంది. ఈ భవనానికి ప్రహరి గోడ సరిగా లేకపోవడంతో అసాంఘిక కార్యకలపాలు జరుగుతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు.కంబదూరు రెవెన్యూ అతిథి గృహం కవర్లు,చికెన్ వ్యర్థ పదార్థాలతో పారిశుధ్యం పడకేసిందని చెప్పవచ్చు.ఈ విషయం అధికారులకు తెలిసినప్పటికి పట్టి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని ప్రజల అసహనం వ్యక్తం చేస్తున్నారు. పారిశుధ్యంపై పర్యవేక్షించి చర్యలు తీసుకోవాల్సిన అధికాఇరులు వారి జాడ లేకపోవడం గమనార్హం.స్వచ్ఛ భారత్,స్వచ్ఛ సేవ రహిత కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చే అధికార యంత్రాంగం ఆ దిశగా దృష్టి సారించడం లేదని పలువురు అంటున్నారు.ఆరోగ్య శాఖ క్షత స్థాయి సిబ్బంది ఇటువైపు కన్నెత్తి కూడా చూడటం తేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.మరోక వైపు మరుగు దోడ్ల నుంచి వెలువడే వ్యర్థ నీటిని కోందరు రెవెన్యూ అతిథి గృహం అవరణంలోకి వదులుతూ పరిసర ప్రాంతాలను కాలుష్యం చేస్తున్నారు.వ్యర్థ పదార్థాలతో పారిశుధ్యం లోపించి ఆ పరిసర ప్రాంతాలలో ఉండే ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.రాత్రి,పగలు అనే తేడా లేకుండా మందు బాబులు విచ్చల విడిగా కర్ణాటక మద్యం సేవిస్తూ రెవెన్యూ అతాథి గృహాన్ని మందు బాబుల నిలయంగా మార్చుకుంటున్నారు.ఏళ్ల తరబడి ఈ కార్యాలయం చెత్తతో నిండి పోయి చెత్త నిలయంగా పేరుపోందింది. ఇప్పటికైనా అధికార యాంత్రంగం కళ్ల తెరచి రెవెన్యూ అతిథి గృహానికి సరైన ప్రహరి గోడను నిర్మించి పర్యావరణాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## యువరైతు కుటుంబాన్ని ఆదుకోవాలి

-కెపివిఎస్ నాయకుల డిమాండ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కెవిపిఎస్ నాయకులు

**లేపాక్షి, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

కుశలవా సంస్థ ఆదీనంలో వున్న దళిత రైతుల భూములు తిరిగి దళితులకు అప్పగించాలని గత కొన్ని రోజులుగా భూ పోరాటంలో వున్న యువరైతు మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్న వెంకటేష్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని కెవిపిఎస్ నాయకులు హనుమయ్య, గోపాలకృష్ణ, రమణ డిమాండ్ చేశారు. మంగళవారం లేపాక్షిలోని ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో పత్రికా విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆత్మహత్య చేసుకున్న యువరైతు కుటుంబానికి కుశలవా సంస్థ స్వాధీనం చేసుకున్న భూమిని తిరిగి ఇవ్వాలని, ప్రభుత్వం కూడా ఆ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుని నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాకుండా మృతుని పట్ల అనేక విధాలుగా వస్తున్న విమర్శలను వాళ్ల ఖండించారు. మా భూ పోరాటంలో వస్తున్న ఆరోపణలు అవాస్తవమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రెవెన్యూ అధికారులు ఆ కుటుంబానికి న్యాయం చేసి అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నారాయణప్ప, కిష్టప్ప, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న గోరుముద్దను అకస్మిక తనఖీ

**అమరాపురం,అక్టోబర్ 10,ప్రభాతవార్త**



పరిశీలిస్తున్న దృశ్యం

అమరాపురం మండలం బసవనపల్లి జడ్పి హైస్కూల్ నందు జగనన్న గోరు ముద్దను ఎంపిపి ఈరన్న ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి జగనన్న గోరుముద్ద సక్రమంగా అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గోరుముద్ద కార్యక్రమాన్ని విద్యార్థులకు అందిస్తున్నట్లు దీన్ని సక్రమంగా వినియోగించు కోవాలని ఆయన కోరారు.తర్వాత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట రమణరెడ్డికి, విద్యార్థులకు మంచి భోజనం అందించాలని మెను పాటించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కృష్ణమూర్తి,సచివాలయ కన్వీనర్ నరసింహమూర్తి,దివాకర్ పాల్గొన్నారు.

## దుర్గమ్మకు పూజలు చేసిన తేదేపా నాయకులు



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**ధర్మవరం రూరల్,అక్టోబర్ 10,ప్రభాతవార్త**

మాజి ముఖ్య మంత్రి ప్రతి పక్షనేత చంద్రబాబు నాయుడు అక్రమ కేసులో ఉన్న ఆతన్ని వెంటనే విడుదల చేయాలని కోరుతూ దుర్గమ్మ గుడిలో టిడిపి నాయకులు,కార్యకర్తలు మంగళవారం పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు కమతం కాటమయ్య,పనికుమార్,కేశగాల్ల శ్రీనివాసులు,బీరే శ్రీనివాసులు, పరిసే సుధాకర్ మాట్లాడుతూ నేడు వైసిపి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయించడం బేదిరింపు ధోరణికి వెళ్లడం సరైన పద్ధతి కాదని తెలిపారు.అదేవిధంగా వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ప్రతి పక్ష పార్టీల నాయకులపై అక్రమ కేసులు బనాయించి,జైలుకు పంపడం లాంటివి చేయడం దారుణమని తెలిపారు.ఎన్నికుయుక్తులు పడినా వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాళ్లపల్లి షరీఫ్,అంబటి సనత్,గోషల శ్రీరాములు,కేతినేని రాజా,కొత్తపేట ఆది,బొట్టు కృష్ణ,కత్తుల బాబ్జి,మాధవరెడ్డి,అద్ర మహేష్,రాయపాటి శివ పాల్గొన్నారు.

## సప్తగిరిలో ఉపాధ్యాయులకు సత్కారం



అభినందిస్తున్న దృశ్యం

**హిందూపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

పట్టణంలోని సప్తగిరి కళాశాలలో అధ్యాపకులుగా పనిచేసే కాంట్రాక్ట్ పద్ధతిపై ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులుగా నియమితులైన వారిని స్థానిక సప్తగిరి కళాశాలలో ఘనంగా సన్మానించారు. 1998 డిఎస్‌సి క్వాలిఫైడ్ జాబితా ఎంటిఎస్ పద్ధతిపై ఉపాధ్యాయులుగా కరణం గోపినాథరావు, కిష్టప్ప, ప్రభాకర్‌లతో పాటు సప్తగిరి కళాశాల పూర్వ ప్రిన్సిపాల్, సిఇఒ పనిచేసిన ఈశ్వర్‌రెడ్డికి టీచర్ పోస్టులు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో స్థానిక కళాశాలలో మంగళవారం వారిని అధ్యాపక బృందం ఘనంగా సన్మానించారు.

## ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యం



వైద్య శిబిరాన్ని తనిఖీ చేస్తున్న ప్రోగాం ఆఫీసర్ డాక్టర్ అనుపమ జేమ్స్

**ఉరవకొండ, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

ఆరోగ్యవంతమైన సమాజాన్ని రూపొందించాలన్నదే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఉద్దేశమని ప్రజాప్రతినిధులు, అధికారులు పేర్కొన్నారు. మండల పరిధిలోని రాయంపల్లి గ్రామంలో మంగళవారం సర్పంచ్ జి.సుజాత అధ్యక్షతన జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య శిబిరం కార్యక్రమానికి ఈఓఆర్డీ పి.చంద్రమౌళి మాత్రమే హాజరయ్యారు. ఈ సందర్భంగా రాకెట్ల పీహెచ్‌పీ వైద్యులు డాక్టర్ పావని, వెంకటేష్‌నాయక్, డాక్టర్ హరిత బృందం రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందించారు. వివిధ దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న వారికి డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద ఆపరేషన్లు నిర్వహించడానికిగాను ఎంపిక చేశారు. కాగా ఉచిత వైద్య శిబిరం సందర్భంగా అక్కడ ఐసీడీఎస్ ప్రాజెక్టుకు చెందిన అంగన్‌వాడీలు ఏర్పాటు చేసిన స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కాగా వైద్య శిబిరాన్ని ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనుపమ జేమ్స్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేష్, వైసీపీ నాయకులు ఎర్రిస్వామిరెడ్డి, రాకెట్ల పీహెచ్‌సీ సీహెచ్‌ఓ నాగరయ్యగ్య, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ షఫీ తదితరులు పాల్గొన్నారు.

## గుత్తిలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్

**గుత్తి, అక్టోబర్ 10 ప్రభాతవార్త**



నీటి ట్యాంకులను కమీషనర్ పరిశీలిస్తున్న దృశ్యం

గుత్తి మున్సిపల్ పరిధిలో మంగళవారం కమీషనర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్‌స్పాట్ ఏరియాలు, స్పాట్ డెలివరీ ట్యాంకులు, డస్ట్‌బిన్, తదితిర ప్రాంతాల్లో కమీషనర్‌తో పాటు పారిశుద్య విభాగం సిబ్బంది పరిశీలించారు. ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని నీరు నిల్వ వుంచకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మురుగుకాలువలు లేనిచోట ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. జాబ్‌చార్జ్ ప్రకారం సిబ్బంది విధులు నిర్వహించాలని సంబంధిత అధీకృత అధికారి అనుమతి లేకుండా శానిటేషన్ సిబ్బంది సెలవులపై వెళ్లరాదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్‌బోర్డు ఆస్తులను ఉపాధి కోసం వినియోగించాలి

-వైకాపా పట్టణ కన్వీనర్ హుసేన్‌పీరా



**గుత్తి, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

గుత్తి మున్సిపాలిటి పరిధిలో వక్ఫ్‌బోర్డుకు చెందిన కోట్లాది రూపాయల విలువైన భూములను ముస్లిం కుటుంబాల్లోని పేదల ఉపాధి అవకాశం కోసం వినియోగించాలని వైకాపా పట్టణ కన్వీనర్ హుసేన్‌పీరా డిమాండ్ చేశారు. విలువైన కోట్లాది భూములు ముతవల్లులు తమ ఆదీనంలో వుంచుకుని ఫంక్షన్‌హాళ్లు, పెట్రోల్ పంపులకు లీజుకు ఇస్తూ ఆర్థికంగా వృద్ధి చెందుతున్నారే తప్పా ముస్లిం కుటుంబాలకు ఎలాంటి ఉపయోగంలేదన్నారు. నిరుపేదలైన ముస్లిం యువతకు ఉపాధి కల్పించే దిశగా వక్ఫ్‌బోర్డు అధికారులు చర్యలు తీసుకుని ఆ స్థలాలు కేటాయించాలని ఆయన కోరారు. ఎకరాల మేర భూములు కేవలం కొన్ని కుటుంబాలకే పరిమితం కావడం వల్ల ఇతర ముస్లింలకు ఉపాధి కల్పనకు అవకాశం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

### ఇంటి పట్టాలు రద్దును వ్యతిరేకిస్తూ

## తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

**విడపనకల్లు, అక్టోబర్ 10 ప్రభాతవార్త**



తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో సర్వేనెంబర్ 503-సి1, 502-సి2లో ఇచ్చిన ఇళ్ల పట్టాలు రద్దు చేస్తామంటూ తహశీల్దార్ ఇచ్చిన పబ్లిక్ నోటీసు మండలంలో తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఇళ్ల పట్టాలు పొందిన లబ్దిదారులు, వివిధ పార్టీల నాయకులు ఆందోళనలకు దిగారు. 2007-08వ సంవత్సరంలో ప్రభుత్వం పేదలకు ఇంటి స్థలాల కోసం సర్వేనెంబర్ 503-సి1, 502-సి2లో 11.58 ఎకరాల భూమిని కొనుగోలు చేసింది. అయితే ఆ భూమిలో గత 2018వ సంవత్సరం తేదేపా ప్రభుత్వంలో 446 మంది లబ్దిదారులకు ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. అయితే ఇంటి పట్టాలు పొందిన లబ్దిదారులకు తమ ఇంటి స్థలం చూపించకపోవడం మరియు అక్కడ సరైన మౌళిక సదుపాయాలు ప్రభుత్వం కల్పించకపోవడంతో లబ్దిదారులు ఇళ్ల నిర్మాణాలు చేపట్టలేదు. ఇంటి స్థలం లబ్దిదారులు మాట్లాడుతూ తమ ఇంటి పట్టాలు రద్దు చేయకుండా తమకు ఇంటి స్థలం చూపించి మౌళిక సదుపాయాలు కల్పిస్తే తాము ఇళ్ల నిర్మాణాలు చేపడతామని తెలిపారు. తేదేపా పార్టీ నాయకులు మాట్లాడుతూ గతంలో ఇచ్చిన పట్టాలు రద్దు చేయకుండా అక్కడ ఇంటి నిర్మాణాలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంటి పట్టాలు రద్దు ఆలోచనను విరమించుకోవాలని లేని యెడల తహశీల్దార్ కార్యాలయం ఎదుట వంటవార్పు కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని తహశీల్దార్ ఈరమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇళ్ల స్థలాల లబ్దిదారులు, సిపిఐ నాయకుల చెన్నారాయుడు, తేదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ కోతలను నిరసిస్తూ రైతుల ఆందోళన



విద్యుత్ ఉపకేంద్రం ఎదుట నిరసన తెలుపుతున్న రైతులు

**విడపనకల్లు, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

వ్యవసాయానికి విద్యుత్ కోతలను నిరసిస్తూ మండలంలోని మాళాపురం విద్యుత్ ఉపకేంద్రం ఎదుట మంగళవారం రైతులు, తేదేపా నాయకులు నిరసన చేపట్టారు. వేలాపాలలేని కోతల కారణంగా పంటలకు నీరు అందక ఎండిపోతున్నాయన్నారు. అధికారులను ప్రశ్నిస్తే సమాధానం ఇవ్వడం లేదని వాపోయారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నామని చెబుతున్నప్పటికి ఒక్క గంట కూడా రైతుల పంటలకు విద్యుత్ అందించడంలేదన్నారు. తేదేపా నాయకులు మాట్లాడుతూ రాత్రి సమయాల్లో సమయానుకూలంగా విద్యుత్‌ను అందించడం లేదని, అందచేత ఉదయం పూట విద్యుత్‌ను అందించాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించాలని పలుమార్లు విద్యుత్ అధికారులకు సంప్రదించినప్పటికి పై నుండి విద్యుత్ కోతలు వున్నాయని, మా చేతిలో ఎటువంటి కోతలు లేవని అధికారులు చెబుతున్నారన్నారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, తేదేపా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టండి

**విడపనకల్లు, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

హెచ్ఎల్‌సి కెనాల్‌కు త్వరలో నీటి సరఫరాను నిలిపేస్తున్న క్రమంలో మండల కేంద్రంలోని శ్రీసత్యసాయి మంచి నీటి చెరువుకు నీటి పంపింగ్ త్వరగా చేపట్టి వేసవి తీవ్రత దృష్ట్యా గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి ప్రజల దాహార్తిని తీర్చేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని తేదేపా నాయకులు మంగళవారం ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ ధనుంజయకు వినతిపత్రం అందచేశారు. తేదేపా నాయకుడు హనుమంతు మాట్లాడుతూ ఈ మంచినీటి చెరువు ద్వారా 9 గ్రామాలకు తాగునీరు సరఫరా అవుతోందన్నారు. ఈ గ్రామీణ నీటి సరఫరా పథకాన్ని సకాలంలో నీటితో నింపాలన్నారు. విద్యుత్ సరఫరా లేదన్న కారణంతో నీటిని సరఫరాని నిలిపివేస్తే ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పుడు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తేదేపా నాయకులు హనుమంతు, రామాంజినేయులు, చంద్ర, నాగరాజు, మండల కన్వీనర్ మారయ్య, తదితరులు పాల్గొన్నారు.



మంచినీటి చెరువులో నీటి మట్టం పరిశీలిస్తున్న తేదేపా నాయకులు

## బుద్ధిమాంద్యుల పాఠశాలను సందర్శించిన న్యాయమూర్తి

-విద్యార్థులు క్షేమ సమాచారంపై ఆరా, సిబ్బందికి పలు సూచనలు



బుద్ధి మాంద్యం విద్యార్థులతో జడ్జీ డి.దుర్గాకళ్యాణి

**ఉరవకొండ, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

పట్టణంలోని ఆర్డీటీ ఫీల్డ్ కార్యాలయం ఆవరణంలోగల బుద్ధిమాంద్యుల పాఠశాలను మంగళవారం మధ్యాన్నం ఉరవకొండ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జీ డి.దుర్గాకళ్యాణి సందర్శించారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అక్కడ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి అక్కడ సిబ్బందికి వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. బుద్ధిమాంద్యం పిల్లలను జాగ్రత్తగా కంటికి రెప్పలా చూసుకోవాలని సూచించారు. తమకు ఇది కావాలని వారు చెప్పుకోలేని స్థితిలో ఉంటారు కాబట్టి వారి అవసరాలను ఎప్పటికప్పుడు గ్రహించి వారికి వాటిని సమకూర్చి ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. బుద్ధిమాంద్యం పిల్లల రక్షణకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో బుద్ధిమాంద్యం పాటశాల ఇంచార్జ్ యోగానంద తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన టీడీపీ రిలే నిరాహార దీక్షలు..!



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం, దర్గాలో ప్రార్థనలు నిర్వహిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ 27 రోజులపాటు నిర్వహించిన రిలే నిరాహార దీక్షలు ఉరవకొండలో ముగిసాయి. చంద్రబాబుపై రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులన్నీ వీగిపోయి ఆయన కడిగిన ముత్యంలా బయటకు రావాలని కోరుకుంటూ మంగళవారం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని 10వ వార్డులోగల భక్త మార్కెండేయస్వామి ఆలయంలో పూజలు, బీసీ జైనబ్బీ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రిలే నిరాహార దీక్షలను నిలిపివేస్తున్నామని పార్టీ అధిష్టానం సూచనల మేరకు బుధవారం రోజు నుండి వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ఎన్.విజయభాస్కర్, కార్యదర్శి మోపిడి గోవిందు, పట్టణ అధ్యక్షులు మాదినేని రామాంజినేయులు, వజ్రకరూరు మండల అధ్యక్షులు నూతేటి వెంకటేష్, నాయకులు యం.రామాంజినేయులు, చాబాల అల్లాబకాష్, నూర్, గోపాల్, షమ్ము, వీరేష్, ఆనంద్, వరప్రసాద్, పామిడి నూర్, నిమ్మల ప్రసాద్, వడ్డే లాలుస్వామి, గమ్ ప్రభాకర్, శంకర సుదర్శన్, యం.సి.మారెన్న, జగదీష్, సుంకన్న, షేక్షావలి పాల్గొన్నారు.

## మైనర్లకు ఓటు హక్కు కల్పించేందుకు ప్రతిపాదించడమేంటి..?!

-తూతూ మంత్రంగా సమావేశం నిర్వహించడంపై రాజకీయ పార్టీల అసహనం



అధికారులను ప్రశ్నిస్తున్న బెలుగుప్ప మండల టీడీపీ నాయకులు

**ఉరవకొండ, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

15, 16 సంవత్సరాల వయసు కలిగిన మైనర్లకు ఓటు హక్కు కల్పించడానికిగాను క్లైములు తీసుకొని ప్రతిపాధించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం కాదా అని నియోజకవర్గంలోని బెలుగుప్ప మండల టీడీపీ ప్రతినిధులు తిప్పయ్య, మల్లి ప్రశ్నించారు. పట్టణంలోని స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం స్పెషల్ సమ్మరీ రివిజన్-2024లో భాగంగా చీఫ్ ఎలక్టోరోల్ రిజిస్ట్రేషన్ అధికారి ఆదేశాల మేరకు 149 ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గ రాజకీయ పార్టీల సమావేశం నిర్వహించగా ఉరవకొండ, విడపనకల్లు, బెలుగుప్ప, వజ్రకరూరు తహశీల్దార్లు బి.హరిప్రసాద్, బి.ఈరమ్మ, ఓబులేసు, టి.కె.చంద్రశేఖర్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ సి.మునీంద్ర, సీనియర్ సహాయకులు యం.బి.సాయిక్రిష్ణ వంశీ హాజరయ్యారు. ఈ సందర్భంగా బెలుగుప్ప టీడీపీ నాయకులు తిప్పయ్య, మల్లి మైనర్లుకు ఓటు హక్కును కల్పించేందుకు ప్రతిపాధించిన వివరాలను సెల్‌ఫోన్లో అధికారులకు చూపించగా ఉరవకొండ, వజ్రకరూరు మండలాల టీడీపీ ప్రతినిధులు విజయభాస్కర్, మోపిడి గోవిందు, నూతేటి వెంకటేష్ వారితో స్వరం కలిపారు. ఓటర్లు ఊళ్లోనే ఉన్నారని నిర్ధారించినా వారి ఓటు తొలగించడానికి నోటీసులు ఇవ్వడం ఎంతవరకు సమంజమని నిలదీశారు. ఇష్టారాజ్యంగా చేర్పులు, మార్పులు చేయడం సరైందికాదని ఈ అంశాలను ఎన్నికల కమీషన్ దృష్టికి తీసుకోకముందే సరిచేయాలన్నారు. పెళ్లై వెళ్లిపోయిన వారి ఓట్లను స్వగ్రామం నుండి తొలగించాలని అన్ని రాజకీయ పార్టీలు ముక్తకంఠంతో కోరాయి. దీంతో స్పందించిన అధికారులు ప్రస్తుతం ఎన్నికల వెబ్‌సైట్ ఫ్రీజ్‌లో ఉందని ఈనెల 17న అన్ని వివరాలను సమావేశంలో అందిస్తామన్నారు. ఈ సమావేశంలో వైసీపీ ప్రతినిధులు ఎస్.తిప్పయ్య, ఏ.సి.ఎర్రిస్వామి, కె.గోవిందు, జి.వన్నప్ప, బసన్న తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యం ప్రతి మానవుడి హక్కు..!

**ఉరవకొండ, అక్టోబర్ 10 ప్రభాతవార్త**



విద్యార్థికు కౌన్సిలింగ్ ఇస్తున్న సైకాలజిస్టు వై.సురేష్‌బాబు

మానసిక ఆరోగ్యం ప్రతి మానవుడి హక్కని ప్రముఖ సైకాలజిస్టు, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ట్రిపుల్ యియియి విభాగాధిపతి వై.సురేష్‌బాబు అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. మానసికంగా జబ్బు పడిన వ్యక్తులు దుఃఖ భావంతో ఏ పనిపైనా ఆసక్తి ఉండకుండా పోవడం, సోమరితనంగా ఉండటం, ఆత్మహత్య చేసుకోవాలన్న ఆలోచనలు మెదడులో మెలగడం, నిర్వీర్యమైన ఆలోచనలు పదేపదే మెదడులో తట్టడం, లక్ష్యం లేకుండా జీవించడం, తనలోతాను మాట్లాడుకోవడం, అకస్మాత్తుగా అసందర్భంగా నవ్వడం, నడవడికలో అనూహ్య మార్పువల్ల ఒత్తిడికు గురి కావడం జరుగుతూ ఉంటుందన్నారు. అంతే కాకుండా గుండె కొట్టుకునేస్థాయి పెరగడం, మద్యానికి, మాదక ద్రవ్యాలకు బానిస కావడం జరుగుతుందన్నారు. ఈ లక్షణాలతో వ్యక్తులు ఎవరైనా బాధపడుతున్నట్లైతే టెలీమానస్ హెల్ప్‌లైన్ నంబర్ 14416కు ఫోన్‌చేసి సలహాలు, సూచనలు ఉచితంగా పొందచవ్చన్నారు. మానసికంగా తీవ్రమైన సమస్యలతో సతమతమవుతున్న విద్యార్థినీ విద్యార్థులు, యువతీ యువకులు, వృద్ధులు తనకు 80744 25979కు ఫోన్ చేస్తే కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని అదేవిధంగా తనతోపాటు ప్రముఖ సైకాలజిస్టు యం.వరలక్ష్మి కూడా ఉచిత కౌన్సిలింగ్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని ఆమెకు సెల్ నంబర్ 85559 01887కు ఫోన్ చేయవచ్చని సైకాలజిస్టు వై.సురేష్‌బాబు సూచించారు.

## విద్యార్థులు ఒరిజినల్ మార్కుల జాబితాలను తీసుకెళ్లండి

**ఉరవకొండ, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

ఇంటర్ విద్యార్థులు తమ ఒరిజినల్ మార్కుల జాబితాలను కళాశాల నుండి తీసుకెళ్లాలని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.మమత సూచించారు. మంగళవారం ప్రిన్సిపాల్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఏడాది మార్చి, మే నెల్లో జరిగిన పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థుల ఒరిజినల్ మార్కుల జాబితాలను ఇంటర్ బోర్డు నుండి కళాశాలకు చేరాయన్నారు. విద్యార్థులు కళాశాల కార్యాలయంలో సంప్రదించి వాటిని తీసుకెళ్లాలని ప్రిన్సిపాల్ సూచించారు.

05ATP10_05ATP10.qxd 10-10-2023 PM 11:46 Page 1



# చంద్రబాబు విడుదల కోసం ప్రత్యేక పూజలు

ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 10, ప్రభాతవార్త : నిరాధారమైర అరోపణలతో స్కిల్ డెవలప్మెంట్ కేసులో అరెస్ట్ అయిన టిడిపి అధినేత, మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడును విడుదల కోసంటిడిపి మండల పార్టీ కన్వీనర్ జయచంద్ర ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఆభయాం జనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భ ంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోం దన్నారు. ప్రజా సం క్షేమం కోసం నిత్యం పరితపించే చంద్రబాబు లాంటి వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపడం జగన్ పిచ్చి తుగ్లక్ పాలనకు నిదర్శనం అన్నారు. చంద్ర బాబుకు త్వరగా బెయిల్ రావాలని ఆ దేవున్ని మొక్కుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు పిట్టా ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పీట్ల సుధాకర్, సర్పంచ్ రేణుకా బాయి, టిడిపి నాయకులు దారా నాగేంద్ర, సాకివేల శ్రీనివాసలు, జెరిపిటి అంజినప్ప, డాక్టర్ జాకీర్ అహమ్మద్, ఎంపిటిసి శ్రీనివాసులు, వార్డు సభ్యుడు ఆంజనేయులు, మండోజి ఆరిఫ్‌ఖాన్, నిజాం, మీసేవ సుధాకర్, ఓబుళరెడ్డి, సొదీ నాగరాజు, మస్తానమ్మ, చాంద్‌బాష, అంజినప్ప, జెరిపిటి ప్రసాద్, షానవాజ్, ఇర్షాద్, షాను, రమణారెడ్డి, శివారెడ్డి, గంటా శ్రీనివాసులు, కొత్త సుధాక ర్‌రెడ్డి, కంచి సురేష్, అబ్లుహు సేన్, అఖీలా, పాలమ్మ, గంగు లమ్మతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అభయాంజనేయస్వామి ఆలయంలో పూజలు

# పేదలకు మెరుగైన వైద్య సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యం

నల్లచెరువు, అక్టోబర్ 10, ప్రభాతవార్త:

మండల పరిధిలోని చెవిటివారిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం నందు మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మాన్ని వైద్య అధికా రులు మండల అభివృద్ధి అధికారి శకుంతల, మండల అధ్యక్షులు రమణారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే ద్వారా వాలంటీర్‌లు గుర్తించి వివిధ రకాలైన ఆరోగ్య సమస్యలు ఉన్న 314 మందికి గ్రామంలోని వైద్యులు వివిధ రకాలైన ఆరోగ్య పరీక్షలు చేసి చికిత్సలు మందులు చేసిన పంపిణీ చేశారు. అదేవి ధంగా ఐసిడిఎస్ అధికారులు ఏర్పాటు చేసిన జగనన్న సంపూర్ణ పోషణ కిట్లను సంబంధించిన పౌష్టికాహార పధార్థాలను ప్రదర్శించి అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల లోని పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టి ప్రజల ఆరోగ్యాలు, బాగోగుల కోసం ఎనలేని సేవలు, పథకాలన్నీ అమలు చేయడంలో రాష్ట్రంలో మొదటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సూర్య నారాయణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రఫీ ఉన్నీసా, చిన్నపిల్లల వైద్య అధికారులు డాక్టర్ చంద్ర శేఖర్‌రెడ్డి, నాగార్జునరెడ్డి, వైస్ ఎంపిపి నారాయణస్వామి, మాజీ సర్పంచ్ విశ్వనా థ రెడ్డి, సానేహరి నాథ్‌రెడ్డి, వైసిపి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



పౌష్టిక ఆహార పదార్థాలను పరిశీలి ంచిన ఎంపిడిఓ శకుంతల, ఎంపిపి రమణారెడ్డి



మాట్లాడుతున్న ఎంపిపి రమణారెడ్డి

# జగనన్న ఆరోగ్య సురక్ష పేదల ఆరోగ్య రక్ష

ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 10, ప్రభాతవార్త : పేద ప్రజల ఇంటి ముందుకే వైద్య సేవలు అందిచాలన్న సంకల్పంతో ఏపీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేద ప్రజల ఆరోగ్యానికి రక్షణగా నిలుస్తుందని సర్పంచ్ శ్రీదేవి, వైసిపి మండల కార్యదర్శి చంద్రమౌళి నాయుడు తెలియ చేశారు. మంగళవారం తుమ్మల కుంట్లపల్లి సచివాయంలో జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ భానుప్రకాష్, డాక్టర్ కమల్ రోహిత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన న్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా వైద్యులు 7 రకాల పరీక్షలు నిర్వహిం స్తార్నారు. వ్యాధి ఉన్నట్లు నిర్ధారించబడితే అటువంటి వారికి జబ్బు నయం అయ్యేంత వరకూ ప్రభుత్వం సేవలు అందిస్తుందన్నారు. కావున ప్రజలు ఈ వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరచుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎంపీటిసి ప్రభాకరనాయుడు, పంచాయితీ కార్యదర్శి నౌషాద్, ఎంఎల్‌హెచ్‌పి ధన లక్ష్మి, ఏఎన్ఎమ్ తస్మిన్‌భాను, సచివాలయ సిబ్బంది ప్రేమ్, విశ్వనాథ్‌తో పాటు వైసిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



వైద్య శిబిరం ఏర్పాటు చేసిన దృశ్యం

# ఇసుక ట్రాక్టర్ల సీజ్

ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 10, ప్రభాతవార్త : ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న 2 ట్రాక్టర్లను సీజ్ చేసి ఇరువురిపై కేసు నమోదుచేసినట్లు ఎస్సై మల్లికార్జునరెడ్డి తెలియచేశారు. మంగళవారం సోమావతి నది యేటి ఒడ్డు నుంచి ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు సిబ్బందితో వెళ్లి మల్లార్మ గుడి వద్ద కాపుకాచి 2 ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నామన్నారు. మండలంలోని గజ్జికుంట తాండాకు చెందిన కుమావత్ రమేష్‌నాయక్, బోడెద్దులపల్లికి చెందిన భాస్కర్‌నాయుడులపై కేసు నమోదు చేశామన్నారు.

**అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు :** ప్రభుత్వం నుండి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై మల్లికార్జునరెడ్డి హెచ్చరికలు జారీ చేశారు. మంగళవారం సోమావతి నది యేరు నుంచి అక్రమంగా ఇసుకను తరలించిన నేపథ్యంలో ఎస్సై తీవ్రంగా స్పందించారు. చట్టం తన పని తాను చేసుకు పోతుందని ఎవరినీ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.



అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ వద్ద ఎస్సై

# తారు రోడ్డు పనులకు భూమి పూజ

నల్లచెరువు, అక్టోబర్ 10, ప్రభాతవార్త:

మండల పరిధిలోని పంతుల చెరువు నుండి తూపల్లికి రూ. 50 లక్షల వ్యయంతో ఒక్క కిలో మీటర్‌కు నూతన తారు రోడ్డు పనులకు మంగళవారం ఎంపిపి రమణారెడ్డి భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించినప్పుడు ఇచ్చిన మాట ప్రకారం రెండు గ్రామాలను కలుపుతూ తారు రోడ్డు వేయిస్తామని, రోడ్డు లేని గ్రామాలు ఎక్కడా ఉండకూడదని గ్రామ ప్రజలకు హామీ ఇవ్వడంతో రూ. 50లక్షలు విడుదల చేయించి పనులకు ఆమోదించారన్నారు. ఇచ్చిన మాట నిలుపుకున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి నారాయణస్వామి, సర్పంచ్ భర్త రమణారెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు కుర్లి జయచంద్రారెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.



తారురోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపిపి రమణారెడ్డి

# ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపిపి, మండల కన్వీనర్



ఎస్సై లింగన్నను కలిసిన మండల వైసిపి నాయకులు

నల్లచెరువు, అక్టోబర్ 10, ప్రభాతవార్త:

నల్లచెరువు మండలానికి నూ తన ఎస్సైగా బాధ్యతలు చేపట్టి న లింగన్నను మంగళవా రం మండల ఎంపిపి రమణారెడ్డి, మండల కన్వీనర్ బట్టి హైదర్ వలి, మండల వైసిపి నాయ కులు కలిసి పుష్పగుచ్ఛములు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి నారాయణస్వామి, బిసి స్టేట్ కార్పోరేషన్ డైరెక్టర్ డాక్టర్ శంకర్, మాజీ సర్పంచ్ విశ్వనాథరెడ్డి, ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి, సద్దపల్లి రఫీ, డైరెక్టర్ ఆదిమూర్తి, జెఎస్ మండల కన్వీనర్ రాజశేఖర్, సానే హరినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదం జరుగకముందు కుళ్లిపోయి డొల్లగా మారిన చెట్టును తొలగించండి

## - గవిమఠం సహాయ కమీషనర్‌కు స్థానికుల వినతి

ఉరవకొండ, అక్టోబర్ 10 ప్రభాతవార్త

పట్టణంలోని స్థానిక గవిమఠం ఆవరణంలో చికెన్ మార్కెట్ సమీపంలోగల చింత చెట్టు కుళ్లిపోయి డొల్లగా మారిందని ఈదురు గాలులతో వర్షం కురిస్తే చెట్టు కూలిపోయి పక్కనేవున్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌పై పడి ప్రమాదం జరిగే అవకాశం అధికంగా వున్నందున అధికారులు స్పందించి చెట్టును తొలగించాలని స్థానికులు బ్యాళ్ల వరప్రసాద్, రాంబాబు, గోపాలక్రిష్ణ కోరారు. ఈ మేరకు మంగళవారం వారు స్థానిక గవిమఠంలోని దేవాదాయశాఖ కార్యాలయంలో సహాయ కమీషనర్ కె.చిట్టెమ్మకు వినతిపత్రం అందించారు. అనుకోని ప్రమాదం జరిగి చెట్టు కూలిపోతే నిత్యం రద్దీగా ఉండే రోడ్డులో ప్రాణ, ఆస్థి నష్టాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. మఠం అధికారులు ఆలస్యం చేయకుండా చింత చెట్టును తొలగించేందుకు చర్యలు చేపట్టాలని వారు కోరారు.



కుళ్లిపోయి డొల్లగా మారిన చింత చెట్టును చూపుతున్న స్థానికుడు

# విద్యుత్ బిల్లులు తగ్గించాలని సిపిఐ ధర్నా



ధర్నాలో పాల్గొన్న సిపిఐ నాయకులు

బుక్కరాయసముద్రం, అక్టోబర్ 10 ప్రభాతవార్త

విద్యుత్ బిల్లులు తగ్గించాలి ట్రూ అఫ్ సర్దుబాటు చార్జీలు ఇతర భారాలను రద్దుచేయాలని సిపిఐ మండల కార్యదర్శి మర్రిస్వామి ఆధ్యక్షతన బుక్కరాయసముద్రం మండల కేం ద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నాకార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారా యణస్వామి,నియోజకవర్గం కార్యదర్శి నారాయణస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతు గతంలో వాడుకున్న కరెంటుకు తదుపరి భా రం వేసి విధానాన్ని రద్దుచేయాలన్నారు .స్మార్ట్ మీటర్ల బిగింపు నిలిపివేయాలన్నారు.వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌ను కొనసాగించాలన్నారు. ఎస్సీ ఎస్టీ వృత్తిదారులకు ఎక్కడ నివసిస్తున్నా 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తు రాయితీని అందించాలన్నారు.200 యూనిట్లు లోపు వినియోగించే పేదలందరికి ఉచిత విద్యుత్ అందించాలి విద్యుత్ సవరణ బిల్లు 2022ను ఉపసంహరించుకోవాన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మ ర్రిస్వామి తోపాటు సిపిఐ రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు రామక్రిష్ణ, మం డల సహాయ కార్యదర్శి శ్రీనివాసురావు,కార్యవర్గ సభ్యులు నాగేంద్ర, మునీర్, మధు, ఈశ్వర్, చాంద్,నాగరాజు,,వెంకటేష్ తదితిరులు పాల్గొన్నారు.

# 15న కందారమ్మ ఆలయ నూతన గోపురం, కలశ ప్రతిష్ఠాపనోత్సవం

## -భక్తులు తరలివచ్చి జయప్రదం చేయాలన్న ఆలయ కమిటీ

ఉరవకొండ, అక్టోబర్ 10 ప్రభాతవార్త

పట్టణంలోని ఎస్సీ కాలనీలోగల కందారమ్మ ఆలయ నూతన గోపురం, కలశ ప్రతిష్టాపనోత్స వం స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్స రం ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి ఈనెల 15వ తేదీన ఆదివారం జరుగుతుందని ఆలయ కమిటీ పెద్దలు, విశ్రాంత సీడీపీఓ యం.రామాంజినమ్మ తెలిపారు. ఉదయం నూతన గోపుర సంప్రోక్షణ అనంతరం కలశ ప్రతి ష్టాపన జరుగుతుందని భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొనాలన్నారు. భక్తులు మధ్యాన్నం అన్న ప్రసాద వితరణ జరుగుతుందని వివరించారు.



ఉరవకొండలోని కందారమ్మ ఆలయ జీర్ణోద్ధరణ పనులు జరుగుతున్న దృశ్యం

# 13న పివికెకెలో ప్రాంగణ నియామకాలు

అనంతపురం, అక్టోబరు 10, ప్రభాతవార్త ప్రతినిధి

స్థానిక రుద్రంపేట అనంతపురం పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 13వ తేదీన ప్రాంగణ నియామకాలు చేపట్టనున్నట్టు ఆ కళాశాల ప్రిన్సిపాల్ బండి రమేష్‌బాబు తెలిపారు. సాఫ్ట్వేర్ సంస్థ మెక్సావేర్ ఆధ్వర్యంలో ఈ నియామకాలు జరుగుతాయన్నారు. 2020 నుంచి 2023 వంకు ఏదైన డిగ్రీ, లేదా బీటెక్ పాసైన విద్యార్థులు పాల్గొనవచ్చునని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు పివికెకె ఇంజినీరింగ్ కళాశాలకు ఈ నెల 13వ తేదీ ఉదయం 9:30 గంటలకు తమ రెజ్యూంతో హాజరుకావాలని తెలిపారు.

# విద్యుత్ అధికారులను అడ్డుకున్న రైతు వ్యవసాయ కార్మిక సంఘం

పుట్లూరు, అక్టోబర్ 10 ప్రభాతవార్త

మండలంలోని ఓబులాపురం గ్రామంలోని రైతుల విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు, మోటర్లకు స్కాన్ క్యూర్ కోడ్ స్టిక్కర్లను అతికించడానికి వచ్చి న విద్యుత్ అధికారులను మంగళవారం రైతు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వ ర్యంలో అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘ ం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.కృష్ణమూర్తి, ఎస్.సూరి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వెంకటచౌదరి మాట్లాడుతూ ఇప్పటికే రైతులు పూర్తిగా నష్టపోయారని పెట్టిన పెట్టుబడులు కూడా గిట్టని పరిస్థితుల్లో వున్నారన్నా రు. అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితులో వున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం బిజెపి విధానాలను అమలు పర్చడంలో భాగ ంగా రైతు మోటార్లకు మీటర్లు పెట్టే కార్యక్రమాన్ని కేంద్రం నిర్ణయిస్తే ఆ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యుత్సా హంతో అమలు చేయడంలో భాగ ంగా రైతుల కరెంట్ డిపిలకు మోటర్లకు స్కానర్లను సర్వే రూపంలో స్టిక్కర్లు అతికించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని భవిష్యత్తులో ప్రత్యక్షంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని డిమాండ్ చేస్తూ ఓబులాపురం గ్రామంలో మంగళ వారం సర్వేకు వచ్చిన విద్యుత్ అధికారులను అడ్డుకోవడం జరిగి ంది. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పెద్దయ్య, భాస్కర్, నాయకులు చిన్ననాగన్న, నాగేశ్వర, గోపాలు, రామాంజినేయులు, రామ్మోహన్, తదితర రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు

# సుంకులమ్మతల్లి జాతరకు హాజరైన జె.సి దివాకర్‌రెడ్డి



స్థానిక నాయకులతో మాట్లాడుతున్న జె.సి దివాకర్‌రెడ్డి

యాడికి, అక్టోబర్ 10 ప్రభాతవార్త

మండలంలోని కోనఉప్పల పాడు గ్రామంలో మంగళవారం నిర్వహించిన శ్రీసుంకులమ్మతల్లి జాతరకు మాజీ ఎంపి జె.సి దివా కర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు జె.సికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన స్థానిక నాయకులు, కార్యకర్తలను యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో జరుగు తున్న పాలన గురించి, వైసిపి ప్రభు త్వం గురించి ప్రజలు విసిగిపోయారని వచ్చే ఎన్నికల్లో టిడిపి ఘనవిజయం సాధిస్తు ందని జె.సి పేర్కొన్నారు. జె.సి వెంట క్లాస్-1 కాంట్రాక్టర్ చవా వ్ గోపాల్‌రెడ్డి, మండల కన్వీనర్ గొర్తి రుద్రమనాయుడు, కంబగిరిస్వామి, రంగన్న, తాంద్ర విక్రం, నీలకంఠారెడ్డి, రామాంజినేయులు, రామకృష్ణ, తిరంపురం నీలకంఠ, పాల నారాయణ స్వామి, ప్రసాద్, బాల చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# 15 నుండి శ్రీరాజరాజేశ్వరిదేవి శరన్నవరాత్రులు

తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలోని శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మ వారి శరన్నవ రాత్రులు ఈ నెల 15వతేదీ నుండి ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా 15న అమ్మవారు బాలత్రిపు రసుందరి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వను న్నారు. 16న మహాల క్ష్మీదేవి అలంకారము, 17న అన్నపూ ర్ణదేవి అల ంకారము, 18న గాయత్రిదేవి అలంకార ము, 19న భవానిదేవి అలంకారము, 20 న సరస్వతి దేవి అలం కారము, 21న లలితాదేవి అలంకారము, 22న మహిషా సురమర్దిని అలంకా రము, 23న రాజరాజేశ్వరిదేవి అలంకారము, 24న దశమి రజతకవచాలంకృత పార్వతీదేవి అలంకారములో అమ్మవారు దర్శనమివ్వనున్నారు.



శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారు

# మానసిక రోగుల పట్ల ప్రేమాభిమానం చూపించండి

ధర్మవరం రూరల్,అక్టోబర్ 10,ప్రభాతవార్త

మానసిక రోగుల పట్ల ప్రతి ఒక్కరూ ప్రేమాభిమానం చూపించాలని స్పందన హాస్పిటల్ ఎండి డాక్టర్ బషీర్ పేర్కొన్నారు.మానసిక ఆరోగ్య దినోత్సవ సందర్భంగా డాక్టర్ బషీర్ మాట్లాడుతూ మానసిక వ్యాధులతో బాధపడే వారి యెడల వివక్ష,న్యూన్యత భావన,చులకన ధోరణి, అవమానకర హేళన, హింసాత్మక ప్రవర్తన, సామాజిక కలకం,కుటుంబాలలో విద్యాసంస్థలలో,క ార్యాలయాలలో సాఫిక సంఘటనలు ఇంకాను కొనసాగుతుండడం సరైన పద్ధతి కాదని తెలిపారు.ఇలా చేయడం వలన మానసిక ఆరోగ్యంతో బాధపడే వారితో అనుబంధ బాంధవ్వాల యందు అంతరం పేరుగుతుందని,వారు సామాజిక కుటుంబ వ్యవహారాలలో ప్రాధాన్యతకు నోచుకోవడం లేదని తెలిపారు.అప్యాయత ఐక్యత భావన పోందలేక అనందంగా జీవించడానికి ఆవరోధాలు కూడా కలుగుతున్నాయని తెలిపారు.మానసిక రోగుల పట్ల తల్లిదండ్రులతో పాటు ప్రతి ఒక్కరూ ప్రేమ.అభిమానం,అప్యాయతో పలకరించుట లాంటివి తప్పక చేయాలని తెలిపారు.అందుకే ప్రపంచ మానసిక ఆరోగ్య సమైక్య సంస్థ మానసిక ఆరోగ్యం అనేది సార్వత్రిక మానవ హక్కుగా ప్రకటించిందని వారు గుర్తు చేశారు.మానసిక ఆరోగ్యంతో అనందంగా జీవించడానికి కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని వారు తెలిపారు.మానసిక జబ్బులు ఉన్న వారు బాధపడకుండా తప్పనిసరిగా వైద్యుల వద్ద తగిన వైద్య సహాయం పోంది ఆరోగ్యన్ని పదిలంగా ఉంచుకోవాలని మంచి జీవితాన్ని గడపాలని తెలిపారు.



డాక్టర్ బషీర్

# యాడికిలో జగనన్న ఆరోగ్య సురక్ష



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

యాడికి, అక్టోబర్ 10 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సచి వా లయం-5 పరిధిలో ఎంపిడిఒ లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సం దర్భంగా మండల కన్వీనర్ బొం బాయి రమేష్ నాయుడు, ఉప సర్పంచు కాసా చంద్రమోహన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మో హ న్‌రెడ్డి అమలు చేసిన జగనన ్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని బడుగు, బల హీన వర్గాల ప్రజలకు శ్రీరామ రక్షన్నారు. ఇందులో భాగంగా వైద్యశిబిర ంలో అనంతపురంకు చెందిన వైద్యులు దాదాపు 353 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఇందులో 8 మందిని వైద్య చికిత్సల కోసం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలిం చారు. అనంతరం అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో ఎంపిడిఒ లక్ష్మినారాయణ, ఎంఇఒ కాశె ప్ప, సర్పంచు పందు అనురాధ, ఎంపిటిసిలు అవుకు నాగరాజు, గొడ్డు మర్రి రామమోహన్, జెసిఎస్ మండల ఇన్‌చార్జ్ శివప్రసాద్, వార్డు మెంబర్లు గుం త తిరుపతి, మేకల రామచంద్ర, బాలపెద్దయ్య, పేరం పరమేశ్వర్‌రెడ్డి, మం డల ప్రధాన కార్యదర్శి కోట చౌదరి, దూద్‌వలి, తదితరులు పాల్గొన్నారు.

# నందవరంకు బస్సు సౌకర్యం కల్పించండి

ఉరవకొండ, అక్టోబర్ 10 ప్రభాతవార్త

ఉరవకొండ నుండి నందవరంకు బస్సు సౌకర్యం కల్పించాలని హరినాథ్ అనే ప్రయాణీకుడు కోరారు. పట్టణంలోని స్థానిక ఆర్టీసీ డిపోలో మంగళవారం డయల్ యువర్ డీయం కార్యక్రమం జరిగింది. స్థానిక డిపో మేనేజర్ సి.బాలాజీ దయాల్‌కు వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు ప్రయాణీకులు ఫోన్‌చేసి సమస్యలు వివరించారు. విరుపాక్షి అనే ప్రయాణీకుడు మాట్లాడుతూ ఉరవకొండ నుండి గద్వాల్‌కు వయా గుంతకల్లు, పత్తికొండ, కర్నూల్ మీదుగా బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. దీంతో డీయం స్పందిస్తూ ఇంటర్ స్టేట్ సర్వీసు కావున పై అధికారులకు నివేదిక పంపుతామన్నారు. గోపాల్ అనే ప్రయాణీకుడు మాట్లాడుతూ ఉరవకొండ-అనంతపురంకు కొర్రకోడు మీదుగా బస్సు నడపాలని కోరగా పై అధికారుల అనుమతితో పరిశీలిస్తామన్నారు. సుధాకర్ అనే ప్రయాణీకుడు మాట్లాడుతూ అనంతపురం నుండి ఉరవకొండకు 8.30 గంటల తరువాత పల్లెవెలుగు బస్సు సౌకర్యం కల్పించాలని కోరగా ఈ అంశం పరిశీలనలో ఉందని డీయం చెప్పారు. రాజేష్ అనే ప్రయాణీకుడు మాట్లాడుతూ జయపురం సర్వీసు వయా కడదరకుంట క్రాస్, తిమ్మాపురం మీదుగా నడపాలని కోరగా రూట్ సర్వేచేసి పై అధికారుల అనుమతి కోసం ప్రతిపాదనలు పంపుతామన్నారు. చంద్రశేఖర్ అనే ప్రయాణీకుడు మాట్లాడుతూ ఉరవకొండ-ఆదోని, ఉరవకొండ-మడకశిర వయా పావగడకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరగా డీయం స్పందిస్తూ పై అధికారులకు నివేదిక పంపుతామని అన్నారు.



డయల్ యువర్ డీయం కార్యక్రమంలో పాల్గొన్న డీయం సి.బాలాజీ దయాల్

# విధి నిర్వహణలో ఆర్మీ జవాన్ మృతి

## -నేడు ఉరవకొండలో జవాన్ అంత్యక్రియలు

ఉరవకొండ, అక్టోబర్ 10 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని 8వ వార్డు పాతపేటకు చెందిన రెడ్డిమాసి గోపాల్ (41) అనే ఆర్మీ జవాన్ విధినిర్వహణలో మరిణించారు. కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే..గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ప్రస్తుతం హర్యానా రాష్ట్రంలోని అంబాల ప్రాంతంలో విధులు నిర్వహిస్తూ మంగళవారం తెల్లవారుజామున ఆయన తీవ్ర అస్వస్థతకు గురికాగా అతన్ని ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ కన్నుముశారు. ఆయనకు భార్య అనీత, ఇద్దరు కుమార్తెలు వైష్ణవి, ఛార్విక ఉన్నారు. ఆయన గత 18 సంవత్సరానికి ఆర్మీ జవాన్‌గా దేశానికి సేవలందిస్తున్నారు. ఆయన భౌతికకాయం బుధవారం ఉదయం ఉరవకొండకు చేరుకుంటుందని ఇక్కడే అంత్యక్రియలు నిర్వహించడం జరుగుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు.



అనారోగ్యంతో మృ తి చెందిన రెడ్డి మాసి గోపాల్ (ఫైల్‌ఫోటో)

# డిఎస్‌పి గంగయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం




క్రైమ్ మీటింగ్ నిర్వహిస్తున్న డిఎస్‌పి గంగయ్య
డిఎస్‌పి గంగయ్య

యాడికి, అక్టోబర్ 10 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో మంగళవారం డిఎస్‌పి గంగయ్య ఆధ్వర్యంలో తాడిపత్రి సబ్ డివిజన్‌లోని పోలీసు అధికారులతో నెలవారి క్రైమ్ మీటింగ్ ఏర్పాటు చేశారు. సమావేశంలో పలు అంశాలపై ఆరా తీశారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యా దుదారులు, అర్జీలను త్వరతగతిన పరిష్కారం చూపాలన్నారు. నమోదు చేసిన కేసులను త్వరితగతిన పూర్తి చేసి కోర్టుల్లో చార్జ్‌షీట్ ఫైల్ చేసి కేసుల్లోని సాక్షులు, ముద్దాయిలను కోర్టు నందు క్రమం తప్పకుండా హాజరుపరచాలని డిఎస్‌పి పేర్కొన్నారు. మిస్సింగ్ కేసుల్లో తప్పిపోయిన వారిని వెతికేందుకు తగిన టీములను ఏర్పాటు చేసి వారిని పట్టుకరావాలన్నారు. దొంగతనాలు జరగకుండా నైట్‌బీట్ సిస్టంను మెరుగుపర్చాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి సబ్ డివిజన్ పరిధి పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# శుభకార్యాలకు హాజరైన హర్షవర్ధన్‌రెడ్డి



కార్యక్రమంలో పాల్గొన్న హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలో మంగళ వారం జరిగిన పలు శుభకార్యాల కు యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన వెంట పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు వున్నారు.

